



దుగ్గొండి: సమావేశంలో మాట్లాడుతున్న రాజేశ్వర్‌రావు, నర్సంపేట: 14వ వార్డుల్లో బీఆర్‌ఎస్ విస్తృత ప్రచారం చేస్తున్న నాయకులు, చెన్నారావుపేట: బీఆర్‌ఎస్ ప్రచార వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

# పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు ఖాయం

**భారీ మెజార్టీ కోసం కార్యకర్తలు కృషి చేయాలి**

**సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి**

**బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటనారాయణ**

**పెద్ది గెలుపు కోసం గులాబీ శ్రేణుల ఇంటింటా ప్రచారం**

నర్సంపేట, అక్టోబర్ 31: పెద్ది సుదర్శన్‌రెడ్డి మరోసారి ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ అన్నారు. నర్సంపేటలోని 22, 14, 16వ వార్డులో బీఆర్‌ఎస్ శ్రేణులు మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక దఫా పెద్ది ఎమ్మెల్యేగా గెలిచినందుకే నర్సంపేటలో ఊహించని అభివృద్ధి జరిగిందన్నారు. ఏ నియోజకవర్గంలోనూ లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకం నర్సంపేటలో అమలయ్యేలా ఎమ్మెల్యే కృషి చేశారన్నారు. పెద్దికి అధిక మెజార్టీ అందించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించాలని సూచించారు. పెద్దిని మరోసారి ఆశీర్వదిస్తే నర్సంపేటను రెట్టింపుస్థాయిలో అభివృద్ధి చేస్తారన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నల్లా మనోహర్‌రెడ్డి, గుంటి కిషన్, కౌన్సిలర్ వేల్పుగొండ పద్మా రాజు, తాళ్లపల్లి చంద్రప్రకాశ్, నాగెల్లి శివ, రామగోని సుధాకర్, గాలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

దుగ్గొండి: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ మండలాధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. మందపల్లి, మదిరలో మంగళవారం బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పెద్ది ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రజల్లో చర్చ పెట్టాలని కార్యకర్తలను కోరారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా నిత్యం ప్రజల్లో ఉంటున్న పెద్దిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ యూత్ కన్వీనర్ రాజ్‌కుమార్, సర్పంచ్ మొగ్గం మహేందర్, ఉపసర్పంచ్ మాతంగి భరత్, వేల్పుల శ్రీను, పెండ్యాల సుమన్, ఎస్సీసెల్ మండల నాయకులు రాజ్‌కుమార్, అనిల్ పాల్గొన్నారు.

### కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

నర్సంపేటరూరల్: పెద్ది గెలుపు కోసం బీఆర్‌ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, జడ్పీటీసీ కోమాండ్ల జయ పిలుపునిచ్చారు. మండలంలోని దాసరిపల్లి, కమ్మపల్లిలో పార్టీ గ్రామ కమిటీల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మచ్చిక నర్సయ్యగౌడ్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ మోతె జయపాల్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కొడారి రవన్న, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు భూక్యా వీరన్న, క్లస్టర్ ఇన్‌చార్జీలు మోతె పద్మనాభరెడ్డి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, కొడారి రవన్న, కడారి కుమారస్వామి, తాళ్లపల్లి రాంప్రసాద్, కట్ల సుదర్శన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మురాల మోహన్‌రెడ్డి, మోటూరి రవి, సర్పంచ్ వల్గుబెల్లి రంగారెడ్డి, ఎంపీటీసీ వల్గుబెల్లి విజయ-ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా ముగ్దుంపురంలో సర్పంచ్ పెండ్యాల జ్యోతి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు చాపర్తి భిక్షపతి, పెండ్యాల ప్రభాకర్, బీసీసెల్ మండల అధ్యక్షుడు పెండ్యాల సదానందం, ఉప సర్పంచ్ ఇస్లావత్ రాజన్న, మల్లేశం, రవి, రమేశ్, సురేశ్ పాల్గొన్నారు.

### పెద్దికి కృతజ్ఞతా ఓటు వేయాలి

ఖానాపురం/చెన్నారావుపేట: పాకాలకు గోదావరి జలాలను తీసుకొచ్చి ఆయకట్టు రైతుల దశాబ్దాల కల నెరవేర్చిన పెద్ది సుదర్శన్‌రెడ్డికి రైతులు కృతజ్ఞతా ఓటు వేసి గెలిపించాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ మస్తాన్ కోరారు. పెద్ది గెలుపు కోరుతూ ఖానాపురం, మనుబోతులగడ్డలో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో వాల్‌పోస్టర్లను ప్రదర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ సోమయ్య, దాసరి రమేశ్, తక్కళ్లపల్లి రమేశ్, కుందెనపల్లి శైలజ, వేములపల్లి సునీత, సొసైటీ డైరెక్టర్ ఆబోత్ అశోక్, యాకయ్య, నాగుల్‌మీరా, ఉప్పలయ్య,



ఖానాపురం: కారుగుర్తుకు ఓటు వేయాలని వృద్ధురాలిని కోరుతున్న ఎంపీపీ ప్రకాశ్‌రావు

మల్లేశ్, వెంకన్న, సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే, చెన్నారావుపేట మండలంలోని ఖాదర్‌పేట, బోడ మాణిక్యంతండాలో పెద్ది గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పత్తినాయక్, ఎన్నికల మండల ఇన్‌చార్జి బాల్నె వెంకన్న, క్లస్టర్ ఇన్‌చార్జి వీరారెడ్డి, సర్పంచ్ కుమారస్వామి, అమినాబాద్ పీఏసీఎస్ చైర్మన్ రవి, పార్టీ గ్రామ అధ్యక్షుడు మహేందర్, బోడ ఆనంద్ పాల్గొన్నారు.

### దళితులంతా బీఆర్‌ఎస్ వైపే..

నెక్కొండ: దళితులంతా బీఆర్‌ఎస్ వైపే ఉన్నారని, దళితుల అభ్యున్నతి కోసం బీఆర్‌ఎస్ సర్కారు కట్టుబడి పని చేస్తున్నదని ఆ పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు ఈదునూరి రమేశ్ అన్నారు. పెద్దకోర్పోలులోని దళిత కాలనీల్లో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సాదు నర్సింగరావు, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఈదునూరి వెంకటేశ్వర్లుతో కలిసి రమేశ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు యాదగిరి, నేలమారి నాగరాజు, బిర్రు రాజు, పెద్దకోర్పోలు సర్పంచ్ మహబూబ్‌బాపాషా, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె వెంకన్న, బానోత్ శోభన్, కర్ర బుచ్చిరెడ్డి, నిత్యానందం పాల్గొన్నారు. అంతేకాకుండా నెక్కొండలో సొసైటీ చైర్మన్ మారం రాము ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కారుగుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డితోపాటు నాయకులు పాల్గొన్నారు.

### పెద్ది గెలుపే ధ్యేయం..

నల్లబెల్లి: వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని మరోసారి అధిక మెజార్టీతో గెలిపించడమే కార్యకర్తల ధ్యేయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి అన్నారు. మామిండ్లవీరయ్యపల్లెలో పార్టీ క్లస్టర్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పెద్ది గెలుపునకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు పాలెపు రాజేశ్వర్‌రావు, చెట్టుపెల్లి మురళీధర్‌రావు, ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, కోటిలింగాచారి, శ్రీనివాస్‌గుప్తా, మోహన్‌రెడ్డి, ఇంగ్లి శివాజీ, సర్పంచ్ అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### కారుగుర్తుకు ఓటు వేయాలి : పెద్ది

ఖానాపురం: పాకాల ఆయకట్టు రైతుల ఎన్నో ఏళ్ల కలను సాకారం చేసిన బీఆర్‌ఎస్ సర్కారుకు కృతజ్ఞతగా కారుగుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. అశోక్‌నగర్‌లో బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ పాకాలకు గోదావరి జలాలు రావడంతో ఇకపై ఏటా ఆయకట్టులో మూడో పంట పండించుకునే అవకాశం కల్పిస్తామన్నారు. అన్నం పెట్టే పార్టీకే ఓటేసి రుణం తీర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమ్మేళనంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీనాయక్, రాణాప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మహాలక్ష్మి వెంకటనర్సయ్య, యాదగిరిరావు, బండి వెంకన్న, ఇర్కు కోటేశ్వర్‌రావు, దేవేందర్‌రావు, ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

- **దశాబ్దాలపాటు పాలించినా తెలంగాణను పట్టించుకోని హస్తం పార్టీ**
- **గత హామీలను నెరవేర్చిన సీఎం కేసీఆర్**
- **నర్సంపేట డివిజన్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేశా**
- **మరోసారి ఆశీర్వదిస్తే మరింత సంక్షేమం**
- **ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**
- **పెద్దికి పెరుగుతున్న మద్దతు**

నర్సంపేట, అక్టోబర్ 31: కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు మోసపోవద్దని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. పట్టణంలోని 10వ వార్డు ప్రజలు మంగళవారం పెద్దికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్యారంటీ పథకాలు అంటున్న కాంగ్రెస్‌కే రాష్ట్రంలో గ్యారంటీ, వారంటీ లేదని ఎద్దేవా చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ అనేకసార్లు అధికారం చేపట్టిందని, తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. తొమ్మిదిన్నరేళ్ల పాలనతో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత బీఆర్‌ఎస్ సర్కారుకే దక్కిందన్నారు. గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలన్నింటినీ నెరవేర్చారని వివరించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత డివిజన్ వ్యాప్తంగా మౌలిక వసతులు కల్పించినట్లు చెప్పారు. అలాగే, విద్య, వైద్యాన్ని మెరుగుపర్చినట్లు వెల్లడించారు. గోదావారి జలాలను తీసుకొచ్చి రెండు పంటలకు నీరందిస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాగిశెట్టి పద్మాప్రసాద్, బీఆర్‌ఎస్ నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, రామస్వామి పాల్గొన్నారు.



నర్సంపేట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



దుగ్గొండి: ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న దళిత సంఘాల నాయకులు

### దళిత కుటుంబాల్లో వెలుగులు

దుగ్గొండి: ఎమ్మెల్యేగా పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపుతోనే నర్సంపేట నియోజకవర్గంలోని దళిత కుటుంబాల్లో వెలుగులు నిండుతాయని టీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మైసి శోభన్ అన్నారు. మందపల్లి, మహ్మదాపురంలో బీఆర్‌ఎస్ ఎస్సీసెల్ మండల ప్రెసిడెంట్ మంద శ్రీనివాస్ ఆధ్వర్యంలో దళిత నాయకుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా శోభన్ హాజరై మాట్లాడారు. పెద్దికి టీ ఎమ్మార్పీఎస్ మద్దతు ఉంటుందని, కారుగుర్తుకే ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా దళిత కుటుంబాలు తెలంగాణలో అభివృద్ధి చెందినట్లు తెలిపారు. సమావేశంలో బీఆర్‌ఎస్ ఎస్సీసెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోర్కటి రాజ్‌కుమార్, ప్రచార కార్యదర్శి మంద అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ యూత్ మండల ఎన్నికల ఇన్‌చార్జిగా దేవేందర్‌రెడ్డి



నర్సంపేట రూరల్, అక్టోబర్ 31: బీఆర్‌ఎస్ యూత్ విభాగం మండల ఎన్నికల ఇన్‌చార్జిగా మహేశ్వరం గ్రామానికి చెందిన యువ నాయకుడు పిన్నింటి దేవేందర్‌రెడ్డిని పెద్ది ఆదేశాల మేరకు నియమించినట్లు అధ్యక్షుడు నామాల సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు మంగళవారం బీఆర్‌ఎస్ కార్యాలయంలో దేవేందర్‌రెడ్డికి నియామక పత్రం అందజేశారు.

### బీఆర్‌ఎస్ ఎస్సీసెల్ మండల కో కన్వీనర్‌గా రాజు



ఖానాపురం,అక్టోబర్ 31: కొత్తూరుకు చెందిన మగ్గం రాజు బీఆర్‌ఎస్ ఎస్సీసెల్ మండల కో కన్వీనర్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మండలంలో బీఆర్‌ఎస్ బలోపేతం, పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే, ఎంపీపీ ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్‌కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### సోషల్ మీడియాపై జాగ్రత్తగా ఉండాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 31: ఎన్నికల వేళ సోషల్ మీడియాపై జాగ్రత్తగా ఉండాలని నెక్కొండ సీఐ హథీరాం సూచించారు. అన్ని రాజకీయ పార్టీలతో మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సోషల్ మీడియాలో అనుచిత వార్తలను పోస్ట్ చేయొద్దన్నారు. రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఒకరిపై మరొకరు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకూడదన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాట్సాప్ గ్రూపుల్లో ఎన్నికలకు సంబంధించి రాజకీయపరమైన చర్చలు పెట్టొద్దన్నారు.